# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 13 మే 2024 | **తెలంగాణ ప్రాంతీయం** | పేజీలు : 08


## ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి

**మిడ్జిల్, మే 12 (నినాదం న్యూస్) :** జడ్చర్ల పట్టణంలోని బ్రాహ్మణసేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణసేవా సమితి జిల్లా అధ్యక్షుడు భీమాచార్యులు, ప్రధానకార్యదర్శి గొండ్యాల రాఘవేంద్రశర్మ, శ్రవణ్‌కుమార్ శర్మల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ఆలయంలో ఆది శంకరాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్రాహ్మణసేవ సమితి సీనియర్ నాయకులు బాదేపల్లి రంజిత్‌బాబు, పట్టణ అధ్యక్షులు నరేంద్రశర్మ ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పరిశీలన

### పోలింగ్ సిబ్బందితో కలిసి రాత్రి భోజనం చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, మే12 (నినాదం న్యూస్)** పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన 40, 41 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ సందర్భంగా ఉదయమే నిర్దేశిత సమయంలోగా మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా, త్వరగా ఓటు వేసి వెళ్ళే విధంగా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లు, ర్యాంపులు ఏర్పాటు చేశామని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పోలింగ్ సిబ్బంది కోసం కలెక్టర్ తన ఇంటి నుండి స్వయంగా తయారు చేయించి తీసుకొచ్చిన భోజనాన్ని పోలింగ్ సిబ్బందికి వడ్డించి వారితో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా వారితో ఈ కార్యక్రమంమునిసిపల్ కమిషనర్ వెంకటేశ్, తదితరున్నారు.'

# పేలిన బైక్ పెట్రోల్ ట్యాంక్..

### పదిమందికి గాయాలు




**హైదరాబాద్, మే 12(నినాదం న్యూస్):** పాతబస్తీలో ఓ బైక్‌కు నిప్పు అంటుకొని బైక్ పెట్రోల్ ట్యాంక్ పేలిపోయింది. ఈఘటనలో పది మందికి గాయాలు అయ్యాయి.ఈ ప్రమాదం భవనీనగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనానికి అంటుకున్న మంటలు ఆర్పుతుండగా బైక్ పెట్రోల్ ట్యాంక్ ఒక్కసారిగా పేలిపోయింది.

బాధితుల్లో ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉంది.అందులో ఓ పోలీసు ఉన్నట్లు సమాచారం. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందగానే ఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తు న్నారు. బైక్‌కు మంటలు ఎలా అంటుకున్నాయో తెలియాల్సి ఉంది. కాగా.. మొఘల్‌పురా అస్లా ఫంక్షన్‌హాల్ సమీపంలో రోడ్‌పై వెళ్తోన్న బైక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బైకర్ వెంటనే వాహనాన్ని ఆపేశాడు. మంటలు ఆర్పేందుకు స్థానికులు గుమిగూడారు.

ఈ క్రమంలో పెట్రోల్ ట్యాంక్ ఒక్కసారిగా పేలిపోయింది. క్షతగాత్రు లను సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న భవానీ నగర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### వర్షం.. ఈదురు గాలుల

# బీభత్సం

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, వృక్షాలు
- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో నేలకొరిగిన టెంట్లు
- పోలింగ్ బూత్‌ల ఎదుట చేరిన వరద నీరు
- ఇబ్బందులు పడ్డ ఎన్నికల సిబ్బంది



**ఆసిఫాబాద్, మే 12(నినాదం న్యూస్):** జిల్లావ్యాప్తంగా ఆదివారం ఈదురు గాలులతో కూడిన భారీవర్షం కురిసింది. దీంతో ఈదురుగాలులకు ఆయా మండలాల్లో చెట్లు, విద్యుత్‌స్తంభాలు విరిగిపడ్డాయి. వర్షం కురి యడంతో పోలింగ్ సిబ్బంది పోలింగ్‌కేంద్రాలకు చేరుకునేందుకు ఇబ్బందులుపడ్డారు. జిల్లా కేంద్రంలో ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షా నికి పలుచోట్ల చెట్లు విరిగిపడగా విద్యుత్ స్తంభా లు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడింది.

ఆసిఫాబాద్‌పట్టణంలోని పీటీజీ బాలుర పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఈదురు గాలులకు టెంట్లు కూలిపోయాయి. టెంట్లు కూలిన సమయంలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. టెంట్లు పూర్తిగా నేలకొరగడంతో ఎన్నికల రిజర్వు సిబ్బంది వరండాలలో తలదాచుకుని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం పంపిణీ పూర్తయ్యాక వర్షం కురియ డంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ బూత్‌లలోకి భారీవర్షం కార ణంగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద వరదనీరు చెరువులను తలపించా యి. అదేపోలింగ్ బూత్‌లలో ఆదర్శపోలింగ్ కేంద్రా న్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు షామి యానాలు సిద్ధం చేయగా ఈదురు గాలులతో పనులకు ఆటంకం ఏర్పడ్డాయి. చిల్డ్రన్స్‌పార్కు సమీ పంలో ఈదురుగాలులతో టేలా ఎగిరిపడి రోడ్డుపై పడిపోయింది. ఆయా మండలాల్లో కురిసిన వర్షానికి పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులు, వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో కొన్ని కేంద్రాల్లో పోలింగ్ సిబ్బంది చీకటిలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొ న్నది. ఆసిఫాబాద్ మండలంలోని గుండి వాగు తాత్కాలిక వంతెన భారీ వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో పోలింగ్‌సిబ్బంది వాంకిడి మండలం కన్నర్‌గాం మీదుగా గుండి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. తుంపెల్లి గ్రామంలో ఇంటిపై చెట్టు పడింది. అదృష్టవశాత్తు అందులో నిదిరిస్తున్న ఇద్దరికి ఎలాంటి గాయాలు కాలేదు. క్షేమంగా బయటపడ్డారు.